# తెలుగు పేపర్-2

(ప్రథమ భాష)

సమయం : గం॥ 2.45 ని॥ మార్కులు: 50

సూచనలు : 1. ప్రశ్నా పత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.

2. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి గం॥2.30 ని॥లు సమయం ఉంటుంది.

3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే వ్రాయాలి.

4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా వ్రాయాలి.

## సెక్షన్-1

**I. అవగాహన - ప్రతిస్పందన** **16 మా**

**అ) రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన క్రింది వానిని సంఘటననుసరించి సరైన క్రమంలో వ్రాయండి.** **1×4=4 మా**

1.(అ) శివధనస్సును ఎక్కు పెట్టగలవాడే సీతకు తగిన భర్త అన్నాడు.

(ఆ) రామలక్ష్మణ భరత శతృఘ్నులు శుక్ల పక్ష చంద్రునిలా పెరిగిపోతున్నారు.

(ఇ) బ్రహ్మదేవతలతో మానవుని చేతిలోనే, రావణుని మరణం ఉందని అన్నాడు.

(ఈ) రాముని కోరిక మేరకు తమ వంశ పుట్టు పూర్వోత్తరాలను వివరించాడు విశ్వామిత్రుడు.

(లేదా)

(అ) లంకను చేరి రావణుడు తన వైభవమంతా చూపించాడు. దాన్ని తృణప్రాయంగా భావించింది సీత.

(ఆ) శరభంగ మహర్షి సీతారామలక్ష్మణులు చూస్తుండగనే తన దేహాన్ని విడచి అగ్ని తేజస్సుతో బ్రహ్మ లోకం చేరాడు.

(ఇ) మారీచుని కంఠధ్వని రామునిదిగా భావించి సీత ఆందోళన చెందింది.

(ఈ) దండకారణ్యం మధ్యకు చేరుకోగానే విరాధుడు అను రాక్షసుడు అమాంతంగా సీతారామ లక్ష్మణులపైకి విరుచుకుపడ్డాడు.

**ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివిభావం వ్రాయండి.** **1×4=4మా**

2. కమలములు నీలుబాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమిలిన భంగిన్
తమ తమ నెలవులు దప్పిన
తమ మిత్రులె శత్రులగుట తథ్యము సుమతీ

(లేదా)

మొదలు జూచిన గడు గొప్ప పిదప గురుచ
నాదికొంచెము తర్వాత నధికమగుచు
దనరుదిన పూర్వ పరభాగ జనితమైన
ఛాయ పోలిక గుజన సజ్జనులమైత్రి

**ఇ. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాయండి. 4×1=4 మా**

సాహితీ సృజలో అంతర్జాతీయ కీర్తినందు కొన్న మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీతజ్ఞుడిగా, చిత్రకారునిగా బహుముఖ ప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేది జనగణమన – గీతం. గీతాంజలి కావ్యం. జనగణమన మన జాతీయగీతంగా పేరు పొందింది. బంగ్లాదేశ్ జాతీయగీతం అమర్‌సోనార్ బంగ్లా కూడా వీరి లేఖిని నుండి వెలువడినదే ఇలా రెండు దేశాల జాతీయ గీతాలనందించిన కవిగా అపూర్వ చరిత్రను సృష్టించారు. శాంతినికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించిన గురుదేవుడుగా కీర్తింపబడ్డాడు. 1913లో గీతాంజలి కావ్యానికి నోబెల్ బహుమతిని అందుకున్నాడు.

3. రవీంధ్రనాథ్ ఠాగూర్ రచనలేవి?
4. రవీంద్రుడు స్థాపించిన విద్యాలయం పేరేమి?
5. రవీంద్రుడు ఏ బహుమతిని అందుకొన్నారు?
6. పై పేరా చదివి ఒక ప్రశ్నను తయారు చేయండి?

**ఈ. క్రింది సంభాషణ చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4×1=4 మా**

కృష్ణ : మిత్రమా ఆదిత్య బాగున్నావా!

ఆదిత్య : బాగున్నాను కృష్ణా, సంక్రాంతి సెలవులు ఎలా గడిపావు

కృష్ణ : నేను, మా తాతయ్య – అమ్మమ్మ వారి ఊరు పోలవరం వెళ్ళాను

ఆదిత్య : పోలవరం ప్రాజెక్టు చూశావా!

కృష్ణ : చూశాను, తాతయ్యతోటే 'పాపికొండలు విజ్ఞానయాత్ర'కు లాంచీలో వెళ్ళాం.

ఆదిత్య : లాంచీలో ప్రయాణం ఆనందంగా ఉంటుంది కదా,

కృష్ణ : లాంచీలో ప్రయాణం ఆనందంగా ఉంటుంది, మాకు సేఫ్టీ జాకెట్స్ కూడా ఇచ్చారు.

ఆదిత్య : ఏమేమి చూశావు

కృష్ణ : పోలవరం ప్రాజెక్టు నిర్మించే ప్రాంతం, ఏనుగు కొండ, అలాగే నదీ మధ్యలో కొండమీద ఉన్న నందీశ్వరుడి గుడి చూశాము. గండిపోచమ్మతల్లి దేవాలయం దగ్గర దిగి కాసేపు ప్రకృతి అందాలు చూసి మళ్ళీ లాంచి ఎక్కాము.

ఆదిత్య : తర్వాత ఎక్కడికి వెళ్ళారు?

కృష్ణ : అల్లూరు సీతారామరాజు దాడిచేసిన దేవీపట్నం పోలీస్‌స్టేషన్ పేరంటాల పల్లి గ్రామాలు చూశాము. తిరుగు ప్రయాణమయ్యాము.

ఆదిత్య : నేను కూడా ఆ ప్రదేశాలు చూడాలని కుతూహలపడుతున్నాను. ఉంటాను.

7. కృష్ణ ఏ యాత్రకు వెళ్ళాడు?
8. కృష్ణ వారి అమ్మమ్మ గారి ఊరు ఏది?
9. కృష్ణ ఏయే గుడులు దర్శించాడు?
10. పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

## సెక్షన్-2

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత** **22 మా**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **5×2=10మా**

11. సుగ్రీవుని పాత్ర స్వభావాన్ని వ్రాయండి?
12. 'మహాత్ములారా! మీరు నన్ను ప్రార్థింపతగదు ఆజ్ఞాపించాలి' అని పల్కిన శ్రీరాముని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?
13. అహల్య శాపవిముక్తి సంఘటనను వ్రాయండి?
14. సీతాపహరణ విషయంలో మారీచుడు రావణునితో ఏమని పల్కినాడు?
15. రావణుని మరణానంతరం శ్రీరాముడు విభీషణునితో పల్కిన మాటలు వివరింపుము?

**క్రింది ప్రశ్నకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **1×4=4 మా**

16. భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవు ఎలా చెప్పగలవు?

(లేదా)

సీతాదేవిని వెతుకుటకు హనుమంతుడు ఎలా బయలుదేరాడు వివరించండి?

**క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు వ్రాయుము.** **2×4=8 మా**

17. ఈ మధ్యకాలంలో ధర్మల్ విద్యుత్ కేంద్రముల నుండి, సెల్‌ఫోన్ టవర్ల నుండి వచ్చే వేడిమికి కొన్ని రకాల పక్షి జాతులు అంతరించిపోతున్నాయి. అంతేకాక ఎండ తీవ్రత తట్టుకోలేక, సేద తీర్చుటకు వృక్షాలు లేక నీరు లేక చనిపోతున్నాయి. అట్టి పక్షుల సంరక్షణకై తగినచర్యలు చేపట్టమని పక్షులు అధికారులతో తెల్పినట్లుగా ఊహించి, పక్షులకు, అధికారులకు మధ్య జరిగిన సంభాషణను ఊహించి వ్రాయండి.

(లేదా)

నేటికాలంలో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను వ్యతిరేకిస్తూ వ్యాసం వ్రాయండి?

18. భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష, వంటి పదాలతో ఒక చక్కని భావాన్ని ప్రకటించే కవిత వ్రాయండి?

(లేదా)

చూడాకర్ణునికి, వీడాకర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో వ్రాయుము?

## సెక్షన్-3

**III. భాషాంశాలు :** **3×2=6 మా**

19. "భగీరథ ప్రయత్నం" ఈ జాతీయం అర్థాన్ని వివరించి సొంతవాక్య ప్రయోగం చేయండి?
20. 'పని ప్రారంభించగానే, విఘ్నం కల్గి ఆగిపోవడం' అనే అర్థంలో ఏ జాతీయం ఉపయోగిస్తాము?
21. "విద్యార్థులందరూ పరీక్షలకు ఆయుత్తమవుతున్నారు" ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దాన్ని ఏ సందర్భాలలో ఉపయోగిస్తామో వ్రాయండి?

www.sakshieducation.com

**ఈ క్రింది ప్రశ్నలకు కోరిన విధముగా జవాబులు వ్రాయండి. 12×1/2 =6 మా**

22. "ఇవ్వీటి మీద నాగ్రహము తగునే" ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి వ్రాయుము?
23. "ధనం పోయిన క్షణమే పరాయి వాడౌతాడు" ఈ వాక్యానికి సరైన ప్రాచీనవచనం గుర్తించి వ్రాయుము.
    (అ) ధనం పోయిన క్షణంలాతివాడగును.
    (ఆ) ధనం పోయిన క్షణమునే లాతివాడగును
    (ఇ) ధనం పోతే లాతివాడౌతాడు
24. శ్రీకృష్ణ దేవరాయలు అనేకమంది కవి పండితులను పోషించాడు. కృష్ణరాయల కాలం ప్రబంధ యుగంగా పిలువబడుతుంది. (ఈ వాక్యంలో కర్మణీ వాక్యాన్ని గుర్తించి వ్రాయండి)
25. "రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ వివరించబడ్డాయి" కర్తరీ వాక్యంగా మార్చి వ్రాయండి.
26. "నన్ను మీరు క్షమింపవలయును" అని జంఘాలశాస్త్రి అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి వ్రాయండి.
27. క్రింది వాటిలో సరైన ప్రత్యక్ష కథన వాక్యాన్ని గుర్తించండి?
    (అ) "మాకు ఎందరో సహకరించారు" అని రచయితలు అన్నారు
    (ఆ) తమకు ఎందరో సహకరించారని రచయితలు అన్నారు.
    (ఇ) వారికి ఎందరో సహకరించారని రచయితలు అన్నారు.
28. "కష్టపడు, ఫలితం ఉంటుంది" అని గురువు గారు చెప్పారు. చేదర్థక వాక్యంగా వ్రాయండి.
29. "నేను మా తల్లిదండ్రుల మాటను అధికమించను" క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యంగా వ్రాయండి.
30. క్రింది వానిలో సరియైన జతను ఎంపిక చేయండి.
    (అ) ఆడక – పాడక – వ్యతిరేకార్థక (ఆ) ఆడుతూ – పాడుతూ – నిషేదార్థకం
    (ఇ) ఆడితే – ఆడకుండా – చేదర్థకాలు
31. "చుట్టాలు వచ్చినా రైలు రాలేదు" ఏ రకమైన వాక్యము గుర్తించి వ్రాయండి.
    (అ) చేదర్థక వాక్యం (ఆ) అప్యర్థక వాక్యం
    (ఇ) నిశ్చయార్థక వాక్యము
32. "సామాన్యులు కూడా అద్భుతాలు సాధించగలరు" ఏ రకమైన వాక్యం వ్రాయాలి.
    (అ) అనుమత్యర్థకం (ఆ) విధ్యర్థక వాక్యం
    (ఇ) సామర్థ్యార్థక వాక్యం
33. "తరగతి గదిలోనికి రావద్దు" అనునిషేదార్థక వాక్యాన్ని అనుమత్యర్థక వాక్యంగా మార్చి వ్రాయండి?

www.sakshieducation.com